### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:26

# అదృశ్యమైన దానివైపు చూచుట

## (Looking To the Unseen)

"కావున మేము అధైర్యపడము, మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, అంతర్య పురుషుడు దినదినమునూ తన పర్చబడుచున్నాడు. మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచచున్నాము. గనుక క్షణమాత్రముందు మా చులుకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువుగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవిఅత్త్యిములు: అదృశ్యమైనవి నిత్యములు"

(2 కొరింథీ 4 :16–18)

దీనిగూర్చి దేవుని ప్రవక్త ఏమి చెప్పియున్నాడో విందాము.

గత ఒకటి లేక రెండు రాత్రులు నండి కొందరు ప్రజలు చక్రాలకుర్చిలో కూర్చోని యున్నారు. ఇప్పుడు వారులేచి మనచుట్టూనడుస్తున్నారు. నీవు దేనికొరకు చూస్తున్నావో. దానిపై అదిఆదారపడియున్నది. నీవు నీభాదవైపు చూచినట్లైతే, నీవు ఎన్నడూ ముందుకు వెళ్ళలేవు. కాని నీవు దేవుని వాగ్దానము వైపు చూసినట్లైతే, దేవుడు తన వాక్యములో వాగ్దానము చేసిన ప్రతి విమోచనా దీవెనకు నీకు హక్కుయున్నది, మరియు అది నీదైయున్నది. నిజము. క్రైస్తవుడు ఎల్లప్పుడు అదృశ్యమైన వాటివైపు చూస్తాడు. (1)

ఇప్పుడు నీవు ఎన్నడైనా దేవుని నుండి ఏదైనా పొందగలిగే మార్గము ఒకటేయున్నది, అది విశ్వాసము ద్వారా, మీరందరూ దానిని గ్రహిస్తారా? మరియు మనము క్రైస్తవులముగా, దృశ్యమైన దానిని మనము ఎన్నడూ చూడము, కాని మనము నమ్మియున్న దానివైపు మనము చూస్తాము. (2 కొరింథీ 5:7). నా భావము గ్రహించారా? ఏభౌతిక సంబంధమైన ఋజువు లేనప్పుడే మనము దానిని నమ్ముతాము. విమోచనా సంభంధమైన ప్రతి ఆశీర్వాధము అదృశ్యమైనదే. ఇక్కడే క్రైస్తవుని యొక్క సర్వాంగ కవచమున్నది. ప్రేమ, సంతోషము, విశ్వాసము, ధీర్ఘశాంతము, మంచితనము, సాత్వికము, దయాళుత్వము మరియు సహనము. ఈ కనబడని అదృశ్యమైన శక్తులే ఒక విశ్వాసి హృదయములో పనిచేయును. (గలతీ 5:22). ఆమెన్. అది నిజము. మనము చూడనటువంటి కార్యముల కొరకు మనము చూస్తాము. మనము అబ్రహాము పిల్లలమైయున్నట్లైతే, అప్పుడు వెలిచూపు ద్వారా మనము నడవము. మనము విశ్వాసము ద్వారా నడుస్తాము. ఏలయనగా అబ్రహాము విశ్వాసము ద్వారా నడిచాడు. మరియు లేనివాటిని యున్నట్లుగా పిలిచియున్నాడు. కారణము దేవుడు ఆ రీతిగా చెప్పియున్నాడు (రోమా 4:16–22),

ఒక మనిషి అదృశ్యుడైన దేవుని దర్శనమును పట్టుకొని, మరియు ఆయన ఎల్లప్పుడును హాజరైయున్నాడని ఎరిగితే (మత్తయి 28:20), అక్కడ ఏదో ఆ మనిషి యొక్క ఆలోచనను చక్కదిద్దుతుంది. అతని చర్యలను చక్కదిద్దుతుంది. మరియు శ్రమలోనూ, ఇబ్బందిలోనూ, అది ఇంకనూ అతని చుట్టూ జరుగుచున్న కార్యములకు పైగా అతనిని చూచునట్లు చేస్తుంది. కారణము ఇంకనూ వాగ్ధానము ద్వారా అతడు అదృశ్యమైనదానిని చూస్తున్నాడు.

ఇప్పుడు, ఈరోజు ఆయన సన్నిధి కేవలము ఇక్కడ ఉన్నదని గ్రహించండి. ప్రభువైన యేసు మరొక లోకములోయున్నాడు, లేక మరొక పరిధిలో యున్నాడు, ఇక్కడే ఈరోజు పరిశుద్ధాత్మ రూపములో యున్నాడు. ఆయన ఆత్మ మన ఆత్మతో కలిసిపోయినది. మన కన్నులు ఆయనను చూడలేవు, కారణము ఇంకనూ అవి భౌతికమైనవి, ఏదో జరిగి మనము దర్శనము చూస్తే తప్ప మనము ఆయనను చూడలేము. ఆయన మరియతో ఆ సమాధి యొద్ద మాట్లాడినంత యధార్ధముగా లేక ఎమ్మాయి మార్గములో క్లియోపాతో మాట్లాడినంత యధార్ధముగా, అంత దృశ్యమానముగా ఆయన ఇక్కడ యున్నాడు (లూకా 24:13-35). ఆయన సన్నిధి ఇక్కడ యున్నది. దానితో మనము దానిని స్పృశించగలము, మానవ దేహములోని ఆ అంతర్భాగములో దానిని స్పృశించగలము, అదే నూతన జన్మ(తో) అని పిలువబడుచున్నది. ఆయన కొరకు ఆకర్షించబడిన ఒక ఆత్మ.

అప్పుడప్పుడు, నీవు నీ మనసును ఆయన మీద కేంద్రీకరించినపుడు, ఆయనయందు విశ్వాసముంచినపుడు, తరువాత అది ఒక యధార్ధతగా మారుతుంది, ఏదో నిన్ను తుడిచివేసిన అనుభూతిని నీవు పొందుతావు. అదే ఆయన పునరుద్ధానము యొక్క ఋజువు. అది "ఏదో ఫలానా అని ఊహించుటకాదు". "అది అది కాదు". "అది అలాగని నేను నమ్ముచున్నాను", అనుట కాదు కాని తిరిగి జన్మించిన ప్రతి వ్యక్తికి అది, "ఒక ఎరుగుటయైయున్నది". అది... అది నీవు ఎరిగియున్నావు. అది అక్కడే తిన్నగా యున్నది. నీవు ఆయనను తాకినపుడు.....

పరిశుద్ధులు ఈరీతిగా చెప్పుట నేను చూశాను, "ఓ మీరు చూడగలరా... దేవుని సన్నిధి సమీపముగా యున్నది"..

మీరంటారు, "ఎందుకని, అక్కడ ఏదోయున్నది.... ఎందుకని, నిజముగా ఆయన అక్కడే యున్నాడు.... అక్కడే సరిగ్గా... ఆయన మరణమునుండి లేచాడు, ఆయన నీ ప్రక్కనే నిలబడియున్నాడు. (4)

ఇప్పుడు ఎలా అబ్రహాము, అతడు అదృశ్యమైనదానిని చూచుటయే కాదు.... అతడు దానిని ఏ కారణముచేత నమ్మియున్నాడంటే, కారణము దేవుడు దానిని చెప్పియున్నాడు. కాబట్టి, మరియు మనము క్రీస్తులో చనిపోయిన వారమైతే, మనము అబ్రహాము సంతానమైయున్నాము (గలతీ 3:29).

అతడు అంతమువైపు చూస్తాడు. ఇటువైపు చూడటానికికి తన చూపులను అతడు ఆపదు. అదిగో అతడు బయటకు చూస్తాడు. వెం(టుక మధ్య స్థానమును చూచినట్లుగా అతడు వాక్యమును పాటిస్తాడు. విశ్వాసము చేయునది అదియే. ఒక మనిషిలో యున్న ఆ విశ్వాసమే ఆ కార్యములను జరిగిస్తుంది.

దేవుడు చూచినదానినే విశ్వాసము చూస్తుంది. కాని తర్కము మరియు జ్ఞానేంద్రియములు, లోకము నీవు దేనిని చూడాలని కోరుచున్నదో దానినే చూస్తాయి, గమనించండి, తర్కము.. "ఎందుకని అది మానవ ఇంద్రియము మాత్రమే అది ఇది అని మాత్రమే అది తర్కిస్తుంది. సరే, ఇది చాలా మంచిగా వుందికదా. వాక్యమునకు వ్యతిరేకముగా యున్న ఆ జ్ఞానేంద్రియములను నీవు వాడినపుడు అలాగే ఖచ్చితముగా జరుగుతుంది, అప్పుడు లోకము చూడగోరునదే నీవు చూస్తావు. కాని విశ్వాసము దానివైపు చూడదు విశ్వాసము దేవుడు . ఏమన్నాడో దానిని చూస్తుంది. (7)

అనేకసార్లు ప్రజలు వ్యాధియొక్క చిహ్నములమీద ఆధారపడియుంటారు, వారి కొరకు ప్రార్థించినప్పటికీ, విశ్వాసముదానిని చూడదు. దేవుడు చెప్పిన దానినే విశ్వాసము చూస్తుంది. విశ్వాసము ఏవిధమైన వ్యాధిలక్షణములను చూడదు. నీవంటావు, సరే, బ్రదర్ బ్రెనోం, వ్యాధి లక్షణములు అక్కడ యున్నట్లయితే, అవి అక్కడ వున్నవని మనము తప్పక చెప్పకూడదా?

నీవంటావు, "ఒప్పుకొనిన దానికి ఆయన ప్రభువైయున్నాడు", "మన ఒప్పుకోలుకు ఆయనే ప్రధాన యాజకుడైయున్నాడు". హెబ్రీ 3 అధ్యా?లో సోదరులలో ఎవరికైనను తెలియును. "ఒప్పుకొనుట", మరియు "చెప్పుకొనుట" ఒకే అర్థమిచ్చు మాట. కాబట్టి మన ఒప్పుకోలుకు ఆయన యాజకుడైయున్నాడు (హెబ్రీ 3:1-2). ఆయన దానిని చేసియున్నాడని మొదటగా మనము ఒప్పుకొను వరకు, ఆయన మనకు ఏమియు చేయడు (హెబ్రీ 4:14- 16).

నీవు ఒక క్రైస్తవుడైయుండి, "చూచుటయే నమ్ముట" అని చెపుతావు. నీవు దానిని నమ్మినట్లైతే నీవు ఎన్నడూ క్రైస్తవుడవు కాలేవు. "విశ్వాసమనునది నిరీక్షించబడువాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువైయున్నది (హెబ్రీ 11:1-2), నీవు ఒక క్రైస్తవుడవైయుండి దానిని చూడవలసిన పనిలేదు దేవుని యొక్క సర్వాంగ కవచమంతయు సహజాతీతమైనదే. ప్రేమ సంతోషము, సమాధానము, విశ్వాసము, దీర్ఘశాంతము, మంచితనము, సాత్వికము, దయాశుత్వము, మరియు పరిశు ద్ధాత్మ అంతయూ అదృశ్యమైనదే. మరియు ఒక క్రైస్తవుడు తన కన్నులతో అది ఏమైయున్నదో చూడవలసిన పనిలేదు. అతడు తన విశ్వాసముతో చూచు దానినే చూస్తాడు. అతని విశ్వాసము ఒకే దానిపై ఆధారపడియున్నది. అది వాక్యమైయున్నది. ఆమెన్(9).

కాని నీవు దేనివైపు చూచుచున్నావో దానిపై అది ఆధారపడియున్నది. నీవు చూచినపుడు. తప్పక ఏమి చూస్తావు? గుర్తుంచుకో. వాక్యముగుండా ఆయనను నీవు చూచినపుడు మాత్రమే నీవు ఆయనను చూడగలవు. (10).

కాబట్టి, చూడు, నీవు దేవుని వాగ్దానము వైపు తప్పక చూడాలి. ఏది జరిగినా లెక్కలేదు, దేవుని వాగ్దానము వైపు చూడు. నీవు దానిని ఎలా స్పృశించావో అలా కాదు, కాని దేవుడు చెప్పినట్లుగా ఇప్పుడు, అది అబ్రహాము విశ్వాసము. (11)

అబ్రహాము యొక్క సంతానము ఏ విధమైన సహజ సంగతుల వైపు చూడదు, ప్రభువు ఏమి చెప్పారో దానివైపు వారు చూస్తారు. (గలతీ 3:7–9), అది వాగ్దానమైయున్నది. అబ్రహాము ఒక వేళ 100 సం॥ఎలు మరియు నా భార్యకు 90సం॥ఎలు, మరియు నేను బాలుడుగా ఆమె ఒక బాలికగా యున్నప్పటి నుండి నాకు సంతానము లేదు అని అనుకుంటే? అతడు ఆ విషయములవైపు చూడలేదు. అతడు వాటిని లేనట్టుగానే చూసెను. మరియు క్రీస్తులో యున్న ఆత్మ మనలో నివశించిన్నట్లైతే, అది మనకు దానినే చేస్తుంది. అది దేవుని బైబిలులో యున్న ప్రతి దైవిక వాగ్ధానములను తీసుకొని, వాటిని వర్తమాన కాలములోనికి పిలిచి, వాటిపై అక్కడ దానికై అది విశ్రమిస్తుంది. (3)

అదృశ్యమైనవే నిజమైనవి, అంతము కానివి. కాని ఇవి తాత్కాలికమైనవి మరియు నశించుపోవుని. అయినను మనము సహజమైన కార్యములనే ఎక్కువ నొక్కి చెప్పుచూ వాటిపట్లనే మనము ఎక్కువ శ్రద్ధను కలిగియున్నాము, మరియు ఆత్మ సంబంధమైన కార్యములపట్ల అతి తక్కువ శ్రద్ధను కలిగియున్నాము, (5)

ఈ చిన్న స్త్రీ, సురేఫనికయు నుండి వచ్చిన ఒక గ్రీకు దేశస్థురాలు, (మత్తయి 15:21– 28). ఆమె యేసు యొక్క కీర్తిని గూర్చి విన్నది. ఇప్పుడు విశ్వాసము ఎలా వస్తుంది? వినుట ద్వారా, వాక్యము వినుట ద్వారా, ఆమె ఆయన్ను గూర్చి విన్నది. మీకు తెలుసా, ఆమె ఒక గ్రీకు దేశస్థురాలైనందున ఎన్నో విషయములు ఆమెను ఆటంకపరచియుండవచ్చు. వినుట ద్వారా విశ్వాసము వస్తుంది (రోమా 10:17), మనము దానిని ఎరుగుదుము. ఆమెను ఎన్నో విషయములు ఆటంకపరచినవి. కాని విశ్వాసము ఒక అవకాశమును కనుగొంటుంది, దాని గూర్చి ఎవ్వరికి ఏమియు తెలియదు. విశ్వాసము ఒక అవకాశమును కనుగొంటుంది, దానిని ఎవ్వరునూ వివరించలేరు. అది నీవు ఏదో ఎరిగినదైయున్నది. ఇతరులు దానిని చూడలేరు కాని విశ్వాసము దానిని చూస్తుంది. విశ్వాసము దానిని చూస్తుంది, కాని భౌతికమైన నేత్రము దానిని చూడలేదు, కాని అంతరంగ నేత్రము దానిని చూస్తుంది (ఎఫెసీ 1:15 – 18)

కారణము మీరు చూడండి, దేవుడు కోరియున్నది జరిగిపోయినదని విశ్వాసము చూస్తుంది. ఓ, ఇది లోనికి వెళుతుందని నేను నమ్ముచున్నాను. విశ్వాసము ప్రస్తుతమున్న కాలము వైపు చూడదు. ఇది ఇక్కడ యున్నదని విశ్వాసము చూడదు. దేవుడు కోరినదాని వైపు విశ్వాసము చూస్తుంది, మరియు దాని ప్రకారము పనిచేస్తుంది. అదే విశ్వాసము చేయునది. దేవుడు కోరినదానిని అది చూస్తుంది, దేవుడు కోరినది జరిగిపోయినదని చూస్తుంది, మరియు దానిద్వారా విశ్వాసము నడిపింపబడుతుంది.

విశ్వాసము దూరశ్రేణి దర్శనమైయున్నది. అది తన చూపులను క్రిందికి తగ్గించదు. అది గురిని పట్టుకొంటుంది. ఆమెన్. మంచిగా గురిచూసి కొట్టు ఎవనికైనను అది తెలియును. అది దూరశ్రేణియైయున్నది. అది ఒక టెలిస్కోపు యైయున్నది. అది ఒక బైనాక్యులర్ (అనగా దూరములోయున్న దానిని చూచు సాధనము) యున్నది, దానితో నీవు ఇటు అటు దగ్గరలో యున్నదానిని చూడవు, ఇప్పుడు సమయము ఎంతైయున్నదని చూచుటకు నీవు బైనాక్యులర్ను వాడవు. చూశారా? దానికొరకు

నీవు దానిని వాడవు, కాని నీవు దూరములో యున్న దానిని చూచుటకు దానిని వాడతావు, అదే విశ్వాసము చేస్తుంది. విశ్వాసము దేవుని యొక్క బైనాక్యులర్ను తీసుకొంటుంది, రెండిటిని, రెండు వైపుల తీసుకొని, పాత నిభంధనలో మరియు క్రొత్త నిభంధనలలో చేయబడిన ప్రతి వాగ్దానమును చూస్తుంది. అదిగో దూరములోయున్న దానిని విశ్వాసము చూస్తుంది. ఇక్కడ వర్తమాన కాలము ఏమి చెప్పినప్పటికి లెక్కలేదు, విశ్వాసము లేనట్టుగానే చూసెను, కారణము దేవుడు చెప్పిన దానిని మాత్రమే అతడు చూచెను. (5)

అబ్రహామా, నేను నిన్ను దీవిస్తాను, మరియు శారా ద్వారా నీకు సంతానమును ఇస్తాను, (అది 17:15:22), దానిని అతడు నమ్మెను. నీవు వ్యతిరేకతవైపు చూడవద్దు, దేవుడు చెప్పినదాని వైపే మనము చూద్దాం. దేవుడు దానిని చెప్పియున్నాడు. అది దానిని సర్ది వేస్తుంది. (12)

ఒక క్రైస్తవుడు తాను భౌతికముగా చూపని వాటివైపు చూస్తాడు. ఇపుడు చూడండి. ఆవిధంగా మాత్రమే నీవు ఒక క్రైస్తవుడుగా వుండగలవు. నీవు దేవునిని నమ్మవలసియున్నది. నీవు చూడని దానిని చూచినపుడు (యోహాను 4:24, హెబ్రీ 11:6). కాని అదృశ్యమైనవే యదార్ధమైనవి అదృశ్యమైనవి. (13)

నీవు దేనివైపు చూస్తున్నావో అది దానిపై ఆధారపడియున్నది, బైబిలు. క్రైస్తవుడు, అదృశ్యమైనవాటిని చూస్తాడు, ఇక్కడ నీవు చూసేవికావు, కాని దేవుడు చెప్పేవి. అది ఒక వాగ్ధానమైయున్నది. సైన్సు ఏమని చెప్పియున్నదో, అది ఏమని చెప్పియున్నదో లెక్కవేయవద్దు, అది దేవుడు చెప్పినదైయున్నది.

మీకు తెలుసా, ప్రజలు వ్యాధి లక్షణములను గూర్చి మాట్లాడతారు. నేను ఏనాడైనా ఎరిగియున్నవారిలో యోనా యున్నంత అధ్వాన్నస్థితిలో ఎవరూలేరని నేను అనుకొంటాను (యోనా 2:1-8). గుర్తుంచుకోండి, అతడు ఒక తిమింగలము కడుపులో యున్నాడు. కాని ఆ ప్రవక్త ఏమన్నాడో తెలుసా? తిమింగలము కడుపు వైపు చూచుటకు అతడు తిరస్కరించాడు. అతడన్నాడు, అవి అబద్దమాడు వ్యర్ధత్వములు, నేను వాటివైపు చూడను. అతడన్నాడు, "నీ పరిశుద్ధాలయము వైపు మరోకసారి చూస్తాను". కారణము సొలోమోను మందిరమును ప్రతిష్టించినపుడు, అతడు ఇలా ప్రార్ధించాడు. అతడు ఒక మనిషి భూ

సంబంధమైన మనిషి, ఆ తరువాత అతడు జారిపోయాడు. అతడు దేవుని మందిరమును ప్రతిష్టించినపుడు, అతడు ప్రార్ధించి ఇలా అన్నాడు, "ప్రభువా, నీప్రజలు ఎక్కడ బాధలో యున్నను, అక్కడ నుండి నీ పరిశుద్ధాలయమువైపు చూచునపుడు, నీవు పరలోకమునుండి వారి మొరను వింటావు". (1రాజులు 9:1-3 8:28-30, 35,36). ఒక భూ సంబంధమైన ఆలయము ద్వారా, సోమోను చేసిన ప్రార్ధనయందు యోనాకు అంత విశ్వాసము యున్నది. (14)

నది యెద్దున, దేవుడు ఒక వెలుగువలె, ఒక పావురము ఆకారములో యొర్దాను దిగివచ్చినపుడు, యోహాను తప్ప ఎవ్వరునూ దానిని చూడలేరు. ఆచుట్టూ నిలబడియున్న ప్రజలలో ఎవ్వరునూ దానిని చూడలేదు. యోహాను తప్ప దానిని ఎవ్వరూ చూడలేరు. అతడు మాత్రమే దాని కొరకు ఎదురుచూచుచుండెను. కాబట్టి దానిని అతడు చూస్తాడని దేవుడు అతనికి చెప్పెను (యోహాను 1:29-34 మత్తయి 3:13-17).

నీవు దేని కొరకు చూస్తువో, నీవు మాత్రమే దానిని చూస్తావు. ఈ రాత్రి క్రీస్తు కొరకు ఎదరుచూస్తూ వచ్చినట్లైతే, నీవు ఆయనను చూస్తావు. నీవు విమర్శింటానికి వచ్చినట్లైతే, విమర్శించడానికి నీకు చేతినిండా దొరుకుతాయి. నీవు దేని కొరకు ఎదురుచూస్తావో దాని మీద అది ఆధారపడియున్నది. (15)

ఆయన అద్భుతమైన వాడు కాదా? ఇప్పుడు ఆలోచించండి మనభావము అదే ప్రతిదీ స్వాధీనపర్చబడినది. ఇకనేను ఎంతమాత్రము నా సొంత ఆలోచన కాను. ప్రభువా, ఇదివరకు నేను ఆలోచించినట్లు నేను ఆలోచించను. ఇక నీవు ఆలోచించినట్లే నేనును ఆలోచిస్తాను. నేను స్వస్థత నొందియున్నానని నీవు వాగ్దానము చేచియున్నావు (యెషయ 53:4-5). నేను దానిని ఆలోచిస్తాను. నా ఆలోచనను నీకు స్వాధీనపర్చుచున్నాను. ఇక ఎన్నడూ నాయొక్క వ్యాధిని గూర్చి నేను ఆలోచించను. నేను కలిగియున్న రోగమును గూర్చి నేను ఆలోచించను. నీవు చెప్పిన దానిని ఆలోచించుట తప్ప మరి దేనిని నేను ఆలోచించను".

ఇప్పుడు, కొన్ని నిమిషముల క్రితము నీ మాదిరిగానేయున్న ఒక వ్యక్తి నీ ముందు నిలబడియున్నాడు. నీవు ఒక రోగిగా యున్నావు, కాని అక్కడ ఆరోగ్యముగా యున్న ఒక వ్యక్తి నిలబడియున్నాడు. నీ వెనకనే ఆరోగ్యముగా యున్న వ్యక్తిగా నీవు యుండవలెనని యేసు పిలుచుచున్నాడు. ఇప్పుడు నీవు విశ్వాసము ద్వారా, నీవు కళ్ళుమూసుకొన్నట్లైతే, తిన్నగా ఆ మంచి ఆరోగ్యము గల శరీరము లోనికి నడిచివెళ్ళుము, తరువాత నడుస్తూ యుందుము ముందుకు సాగిపోతూ యుందుము. (16)

మీరు చూడండి, అది నీ విశ్వాసమైయున్నది అది ఎన్నడూ నీ అనుభూతులు కావు. అది అలాగైయున్నదా అని ఎన్నడూ కాదు లేక నా చెయ్యి తిన్నగా లేకపోయినట్లైతే అది దానిలో చేయునది ఒక్కటి కూడా లేదు. దానిని చేసినది నా విశ్వాసమే.

మనముందరనే విశ్వాసముద్వారా స్వస్థపర్చబడిన ఒక పరిపూర్ణమైన స్వరూపమును మనము చూస్తున్నాము. అప్పుడు నీవు అడుగు తరువాత అడుగు వేసుకుంటూ, తిన్నగా ఆ వ్యక్తిలోనికి నడిచి వెళ్ళుము, మరియు తిన్నగా దాని మీద నడుస్తునే యుందుము. అక్కడే నీవు యున్నావు. అదే దానిని చేసినది. అదే నీ విశ్వాసము, నీ అనుభూతులు కావు, నీ విశ్వాసము దానిని చేసినది. దేవునికి స్తుతి మహిమలు కలుగునుగాక, (17)

=వటవతీవఅ్వవం:

1. బండతో మాట్లాడుట (60–0723) పేరా 20(2)
2. క్రియలు లేని విశ్వాసంమృతము (50–0823) పేరా. 24
3. అదృశ్యమైన వాటిని చూచుచు (58–1003) పేరా 18–19
4. నా విమోచకుడు సజీవుడు. పేరా 47–49
5. అదృశ్యమైన వాటి వైపు చూచుట (59–0410) పేరా 17
6. పట్టుదల (63–0113E) పేరా 42
7. ఏల మొరపెట్టుచున్నావు. పలుకుము (63–071%వీ%) పేజి 30–31
8. తీర్మానము యొక్క ఫలితములు (55–1008) పేరా 24–25
9. చూచుట (63–0428) పేరా 45 9.
10. యేసువైపు చూచుట (63–12296) పేజీ 27
11. అబ్రహాముతో దేవుని నిబంధన (56–0428) పేరా 27
12. శత్రువు యొక్క గవునులు స్వాధీనం చేసికొనుట (59–1108) పేరా 42.
13. అయ్యా, మేము యేసును చూచెదము (62–0724) పేరా 45
14. సొలొమోను కంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు (61–0412) పేరా 72–73
15. యేసు క్రీస్తు నిన్న–నేడు– ఏకరీతిగా ఉన్నాడు (03–06270) పేరా 80
16. వెళ్ళి యేసును లేవుము (63–1130%జు%) పేరా 274.
17. క్రీస్తు అనబడిన యేసును నేనేమి చేయుదును? (63–1124E),